విజయనగర్ కాలనీలోని బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో అమ్మవారు శుక్రవారం శ్రీ సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. -సుల్తాన్‌బజార్, అక్టోబర్ 20

బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

అబిడ్స్, అక్టోబర్ 20 : గోషామహల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. జాంబాగ్ డివిజన్‌లోని హిందీనగర్ భారదారి, కలకత్తా స్వీట్‌హౌస్ లైన్ బస్తీల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. డ్రైనేజీ, కచ్చి మోరీ, స్ట్రీట్ లైట్స్ సమస్య ఉందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దసరా నేపథ్యంలో బతుకమ్మ వేడుకల కోసం బస్తీల్లో చెత్తాచెదారం, నాలా డిసెల్టింగ్ చేయించాలని ఆనంద్ కుమార్‌గౌడ్‌ను కోరారు. కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించామని.. ప్రజలు గుర్తించాలని ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి. నందు కుమార్, ఉద్యమ నాయకుడు వినోద్‌కుమార్, అశోక్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, మనిక్, లత, వాసు, నరేశ్ గౌడ్, శ్రీనివాస్, కిషన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్

కాంగ్రెస్ టికెట్ మార్చే వరకు ఆందోళన

అబిడ్స్, అక్టోబర్ 20 : గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థిని మార్చే వరకు ఆందోళన చేపడతామని గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు సుధీర్ కుమార్ తివారి (గుల్లు మహారాజ్) పేర్కొన్నారు. 30 ఏండ్లకు పైగా కాంగ్రెస్‌లో సీనియర్‌గా ఉన్న తమకు కాదని ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన సునితారావుకు టికెట్ ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు. ధూల్‌పేట లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. స్థానికులకు టికెట్ ఇస్తే కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి టీడీపీ నుంచి వచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నాడని ఆరోపించారు.

దసరా శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారిని శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ దర్శించుకున్నారు. పూజల అనంతరం అమ్మవారి ఆధ్యాత్మిక చింతనతో కూడిన పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. - చాంద్రాయణగుట్ట, అక్టోబర్ 20

కొనసాగుతున్న దాండియా

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రాజస్థానీ ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ, ఎకనామిక్ కమిటీ ఆధ్వర్యంలో గర్బా దాండియా కొనసాగుతున్నది. రామాయణ్ మేళా చీఫ్‌కన్వీనర్ గోవింద్‌రాథి నేతృత్వంలో దాండియా నృత్యాలు జరుగుతున్నాయి. 18 నుంచి ప్రారంభమైన ఉత్సవాలు 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. రెండు రోజులు మిగిలి ఉండడంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.

- అబిడ్స్, అక్టోబర్ 20

విజయదశమి సందర్భంగా రావణదహనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు గోషామహల్ మాజీ కార్పొరేటర్ ముఖేశ్ సింగ్ పేర్కొన్నారు. పురానాపూల్‌లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. - అబిడ్స్, అక్టోబర్ 20

ప్రయాణికులకు శుభాకాంక్షలు

దసరా నేపథ్యంలో తమ తమ ఊర్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేపట్టింది. మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లోని గాంధీ విగ్రహం వద్ద పూలతో దసరా శుభాంక్షలను తెలుపుతూ చేసిన బంతి పూల అలంకరణ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నది.

- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 20